## నవంబర్ 2వ తేది (2014) నుంచి శని గ్రహం వృశ్చిక రాశి లో సంచరించే సమయం లో ద్వాదశ రాశుల వారికి కలిగే శుభాశుభఫలితాలు ఏవిధంగా ఉంటాయో తెలుసుకుందాం:

**మేష రాశి** - జీవిత భాగస్వామి వలన అనుకూల ఫలితాలు. వ్యాపారం లో కూడా మంచి అబివృద్ధి ఉంటుంది కుటుంబం మరియు తల్లి కి సంబందించిన విషయాలు సంతోషకరం గా ఉంటాయి . తలపెట్టిన కార్యాలలో మిశ్రమ ఫలితాలు ఉంటాయి అనవసరమైన ఖర్చులని నియంత్రించుకోవాలి. మీ శక్తి కి మించిన పనులను చేయగలను అనుకోకపోవడం మంచిది. బద్ధకాన్ని వదిలిపెట్టాలి. మోకాళ్ళు వీపు జాయింట్ నొప్పులతో బాధ పడవలసి వస్తుంది. ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేయకూడదు. ముఖ్యం గా వయసు పై బడిన వారు . మీకిష్టం లేకపోయిన కొన్ని కారణాల వలన మీకు కావలసిన వారికి దూరం గా ఉండవలసి వస్తుంది.

మృత్యుంజయ మంత్రం పారాయణ చేయడం మంచిది శనివారం మీ శక్తి కొలది శని గుడికి వెళ్లి పూజించడం నువ్వుల నూనె సమర్పించడం చేయడం మంచిది శని గాయత్రీ మంత్రం చేసుకోవడం, ఒక వేల ఇన్వెస్ట్మెంట్స్ చేయవలసి వస్తే గోల్డ్ బాండ్స్ ప్రభుత్వ సంబంధిత పెట్టుబడులు పెట్టడం మంచిది ఇల్లు ఇళ్ళ స్థలాల మీద ఈ సమయం లో పెట్టుబడులు పెట్టడం మంచిది కాదు.

**వృషభ రాశి** - ముఖ్యం గా రుణ బాధలు కొంత తగ్గుతాయి . బయట వ్యవహారాలలో కొంత అప్రమత్తం గా ఉండాలి. వ్యాపారం, ఉద్యోగం లో మంచి ఫలితాలు ఉంటాయి. తండ్రి తో సత్సంబంధాలు సంతోషకరమైన వాతావరణం ఉంటుంది. ధైర్య సాహసాలు, మీ పై మీకు నమ్మకం వృద్ధి చెందుతాయి. ఆరోగ్యం చక్కగా ఉంటుంది. మీకున్న పేరు ని పాడు చేయడానికి మీ శత్రువులు ప్రయత్నిస్తారు. మీ మాట ని అదుపు లో ఉంచుకొని మాట్లాడడం మంచిది లేక పొతే సంబంధ బాంధవ్యాలు దెబ్బ తినే అవకాశం కలదు. కొన్ని సందర్భాలలో మీరే సర్దుకు పోవలసి ఉంటుంది. విదేశి వ్యవహారాలూ, వ్యాపారాలు విజయవంతమవుతాయి. కష్టపడితే నే తప్ప ఫలితాలు దక్కవు.శివారాధన,ఆంజనేయస్వామి వారి మంచిది.

**మిథున రాశి** - విద్యార్దులు కష్టపడితే మంచి ఫలితాలు ఉంటాయి. ఆదాయం విషయం లో కొంత ఆటంకాలు ఉంటాయి. జీవిత బాగస్వామి విషయం లో మిశ్రమ ఫలితాలు ఉంటాయి. ఎంతో కాలంగా పరిష్కరింపబడని సమస్యలు తీరే అవకాశం కలదు. అనారోగ్య సమస్యలు కూడా కొంత ఊరడిస్తాయి. అప్పులు తీర్చ గలుగుతారు. మంచి అవకాశాలు గుర్తింపు లభిస్తాయి. వచ్చిన అవకాశాలని సద్వినియోగ చేసుకోవడం మంచిది.శివారాధన,ఆంజనేయస్వామి వారి మంచిది.

**కర్కాటక రాశి** - కుటంబ వ్యవహారాలలో మంచి ఫలితాలు ఉంటాయి. మీ శత్రువుల వలన మీరు ఇబ్బంది పడినప్పటికీ తర్వాత వారంతట వారే ఏమి చేయలేక వారి ప్రయత్నాలు నిలిపేస్తారు. తండ్రి కి సంబందించిన విషయాలలో, వ్యాపారం లో, ఉద్యోగం లో కొంత మెలుకువ అవసరం. మీ గురించి మీరు కొంత శ్రద్ధ తీసుకోవడం మంచిది. సంతానానికి సంబంధించి కొన్ని సమస్యలు ఎదురుకోవలసి ఉంటుంది. ఉన్నత చదువులు చేయాలనుకొనే వారికి అవాంతరాలు ఏర్పడతాయి, కొంత ఆలస్యం

కూడా జరిగే అవకాశం కలదు. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. అనవసరమైన లిటిగేషన్లలో తల దూర్చక పోవడం మంచిది. ఆర్థికంగా బాగుంటుంది. ఖర్చులు కూడా నియంత్రించగలుగుతారు.శివారాధన మంచిది.

**సింహం** - శ్రమాంతరం విజయం ప్రాప్తిస్తుంది. స్నేహితులు, బంధువులు, సోదరుల సహాయసహకారాలు లభిస్తాయి. బయట వ్యవహారాలలో సమస్యలు తలెత్తుతాయి. మిశ్రమ ఫలితాలు ఉంటాయి. ఆర్థికం గా కొంత కష్టపడవలసి వస్తుంది, అవసరాలు తీరడానికి అప్పులు కూడా చేయవలసి వస్తుంది. డబ్బులు వచ్చే దారులు కూడా మూసుకొని పోతాయి. ఒక విధం గా పరిక్షా కాలం గా చెప్పవచ్చు. అనవసరమైన గొప్పలకు పోక పోవడం మంచిది. వ్యక్తిగత జీవితం లో కూడా కొంత చికాకులు అసంతృప్తి నెలకొంటాయి . తొందరపాటు లేకుండా ముఖ్యం గా మీరు పని చేసే దగ్గర కొద్దిగా ఓర్పు తో సున్నితం గా మెలగడం మంచిది.మృత్యుంజయ మంత్ర జపం చేయడం మంచిది. శనివారం రోజున శని గుడి కి వెళ్లి కనీసం ఒక పది నిమిషాలు అక్కడ కూర్చొని బయటకి రాగానే బ్రెడ్, బిస్కెట్స్ వంటివి వీధి కుక్కలకి పెట్టడం మంచిది.

**కన్య రాశి** - మీ మాటల చాతుర్యం తో మంచి ఫలితాలు సాదిస్తారు. మీ సంతానం మీకు అన్ని విషయాలలో చేదోడువాదోడుగా ఉంటారు. పరీక్షలలో మంచి ఫలితాలు ఉంటాయి. వాహనాలు నడిపేటప్పుడు అప్రమత్తం గా ఉండాలి. ఆదాయం విషయం లో మిశ్రమ ఫలితాలు ఉంటాయి. తోబుట్టువులతో ఎప్పటి నుండో ఉన్న సమస్యలు తీరుతాయి. అన్ని విషయాల పైన దృష్టి పెట్ట గలుగుతారు. మీ కష్టాన్ని అందరు గుర్తిస్తారు. ఆర్థికం గా మేరుగ్గా ఉంటుంది. లిటిగేషస్ వ్యవహారాల్లో విజయం సాదిస్తారు. **ఆంజనేయస్వామి వారి మంచిది**

**తుల రాశి** - కొత్త ప్రాజెక్టు చేపడతారు. వ్యాపార, ఉద్యోగాలో మంచి అబివృద్ది ఉంటుంది. స్థిరాస్తుల వలన ఆదాయం ఉంటుంది. వృత్తి వ్యాపారాలలో మంచి అబివృద్ది ఉంటుంది. ఆర్థికం గా కొంత కష్ట కాలం గా చెప్పవచ్చు. ఈ కారణం చేత కొన్ని చేయలనుకోన్నవి కూడా చేయలేక పోతారు. మీ మాట ని అదుపు లో ఉంచుకోవాలి, అలాగే ప్రతి చిన్న విషయాన్ని బూతద్దం లో చూడకుండా వెళ్ళడం వలన సంబంధాలు నిలబెట్టుకోగలరు, లేదంటే సమస్యలు ఎదుర్కోవలసి వస్తుంది, వ్యక్తిగత జీవితానికి కూడా ఇది వర్తిస్తుంది. ఆరోగ్య విషయం లో జాగ్రత్త వహించాలి ముఖ్యం గా పళ్ళు, వెన్ను వీపు వంటి సమస్యలు ఎదురుకోవలసి వస్తుంది. శనివారం రోజు శని కి అర్చన పూజాది విధులు చేయడం మంచిది.

**వృశ్చిక రాశి** - శ్రమాంతరం విజయం సాదిస్తారు. ముఖ్యమైన వ్యవహారాలు ప్రారంభించేటప్పుడు సోదరుల యొక్క సహాయ సహకారాలు తీసుకోవడం మంచిది. దాంపత్య జీవితం సాధారణం గా ఉంటుంది. శత్రువుల ను పెంచుకోకపోవడం మంచిది. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. అన్నింటా మిశ్రమ ఫలితాలు లభిస్తాయి. ఆరోగ్య విషయం లో జాగ్రత్త గా వహించాలి. ముఖ్యం గా అసిడిటీ, బద్ధకం , శక్తి హీనం గా ఉండడం వంటి సమస్యలు ఎదురుకోవాలి. వెన్ను వీపు, మోకాళ్ళు పాదాల కి సంబందించిన సమస్యలు తెలెత్తవచ్చు. స్తిరాస్తుల కొన్న వారికి కొంత చికాకులు తలెత్తుతాయి. తోబ్బుట్టువులతో కొన్ని సందర్బాలలో మీకిష్టం లేక పోయినా బంధుత్వాలు నిలబడడానికి కొన్ని ఆచరించవలసి వస్తుంది. మృత్యుంజయ మంత్రం నిత్యం జపించడం వలన ఆరోగ్యానికి మంచిది అన్ని విధాలు గా భద్రతా భావానికి ఈ మంత్రం జపించడం మంచిది శనివారం రోజున శని గుడి కి వెళ్ళి కనీసం ఒక పది నిమిషాలు అక్కడ కూర్చొని బయటకి రాగానే బ్రెడ్, బిస్కెట్స్ వంటివి వీధి కుక్కలకి పెట్టడం మంచిది.

**ధనురాశి** - ఆదాయ వృద్ధి తో పాటు సేవింగ్స్ కూడా చేయగలుగుతారు. మీ వాక్చాతుర్యం మరింత మెరుగవుతుంది. స్నేహితులు, సోదరుల నుండి సహాయా సహకారాలు అందుతాయి. విద్యార్థులు కొంత ఏకాగ్రత అవసరం. చదువు పై దృష్టి పెట్టాలి . ఆరోగ్య విషయం లో కొంత చికాకులు ఉంటాయి. విశ్రాంతి లేకుండా శ్రమించవలసి వస్తుంది. ఆర్థిక విషయాలలో జాగ్రత్త గా వ్యవహరించాలి. మీ మాట ని అదుపులో ఉంచుకోవడం అన్ని విధాల శ్రేయస్కరం. అనవసరమైన ఖర్చుల వలన కొంత అసహనం పెరుగుతుంది. తోబుట్టువులతో సంబంధాలు దెబ్బ తినే అవకాశం కలదు. తొందరపడి పెట్టుబడులు పెట్టకండి. శక్తి హీనం గా ఉండడం, బద్ధకం అసిడిటీ వంటి సమస్యల్ని ఎదురుకోవలసి వస్తుంది.మృత్యుంజయ మంత్రం నిత్యం జపించడం వలన ఆరోగ్యానికి మంచిది అన్ని విధాలు గా భద్రతా భావానికి ఈ మంత్రం జపించడం మంచిది శనివారం రోజున శని గుడి కి వెళ్ళి కనీసం ఒక పది నిమిషాలు అక్కడ కూర్చొని బయటకి రాగానే బ్రెడ్, బిస్కెట్స్ వంటివి వీధి కుక్కలకి పెట్టడం మంచిది.

**మకర రాశి** - సుదీర్ఘం గా మీరు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. మీ శక్తి సామర్థ్యాలు పెరుగుతాయి. తల్లి ఆరోగ్య విషయం లో జాగ్రత్త గా వ్యహరించాలి. ఆస్తి వ్యవహారాలలో అప్రమత్తం గా ఉండాలి. వ్యక్తిగత జీవితం లో మిశ్రమ ఫలితాలు లభిస్తాయి. సంఘం లో మంచి పేరు ప్రఖ్యాతలు, నూతన స్నేహాలు ఏర్పడతాయి. మీరు తలపెట్టిన కార్యాలు విజయవంతమవుతాయి. ఆరోగ్యం కూడా మెరుగు పడుతుంది. రెండు మూడు విధాలుగా సంపాదించ గలుగుతారు. మీ సంబంధాలు బలపడతాయి. వచ్చిన అవకాశాలని ఉపయోగించుకొని ముందుకు వెళ్ళడమే..శివారాధన మంచిది.

**కుంభ రాశి** - అదృష్టం కలసివచ్చి మీకు విజయం ప్రాప్తిస్తుంది. ముఖ్యమైన భాద్యతలు నిర్వర్తిస్తారు. ఇతరులు ఇచ్చే సలహాలు వెంటనే స్వీకరించకుండా కొద్దిగా ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి. సోదరుల విషయం లో కూడా కొంత జాగ్రత్త గా వ్యవహరించాలి. శత్రువులు మీ పై విజయం సాధించలేరు. ఆరోగ్యం లో ఎటువంటి ఇబ్బందులు ఉండవు. విదేశాలకు వెళ్ళే అవకాశాలు ఉన్నాయి. తండ్రి నుండి మంచి సహాయసహకారాలు అందుతాయి, ముఖ్యంగా ఆర్థిక విషయాలలో చేస్తున్న ఉద్యోగం లో మార్పులు .అలాగే చాలెంజింగ్ వర్క్స్ ఎదురుకోవలసి వస్తుంది. అవకాశాలు ఉన్నప్పటికీ ఒత్తిడులు పెరుగుతాయి . చికాకుల వలన మీరు చేయవలసిన పనుల లో జాప్యం జరుగుతుంది. అనవసరంగా అప్పులు చేయడం మంచిది కాదు. ఆరోగ్య విషయం లో జాగ్రత్త వహించాలి.శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆరాధన మంచిది.

**మీన రాశి** - ఆదాయం విషయం లో కొంత ఇబ్బందులు ఎదురుకోవలసి వస్తుంది, అయినప్పటికీ మీ అవసరాలకి ఇబ్బంది లేకుండా జరుగుతుంది. కొన్ని వ్యవహారాలలో ఇతరుల సహాయ సహకారాలు తీసుకోవలసి వస్తుంది. మీ కుటుంబం కొరకు ఎక్కువ ఖర్చులు చేస్తారు. అందరి లో మీ పేరు ప్రతిష్ఠలు పెరుగుతాయి. అన్ని విషయాలలో తొందరపాటు పనికిరాదు కొంత హద్దులో ఉండి వ్యవహరించడం మంచిది. దూర ప్రాంత ప్రయాణాలు. ఉన్నత ఆలోచనలు ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. ఒక నిబద్ధత తో జీవితాన్ని గడిపే వారు రోజు వారి వ్యవహారాలు పాటించడానికి కొంత ఇబ్బంది పడవలసి వస్తుంది. అనవసరమైన ఖర్చులు అదుపు లో ఉంచగలుగుతారు. పై పై మెరుపులకు లొంగక కొంత విచక్షణ తో మెలగ గల శక్తి కలుగుతుంది.ఆంజనేయ స్వామి వారిని పూజించాలి